ఆలోచన ఘనం.. ఆచరణ శూన్యం

- ఒరిగిన విద్యుత్ స్తంభాలు
- గ్రామస్తులకు తప్పిన ప్రమాదం
- అధికారుల పర్యవేక్షణ లోపమంటున్న స్థానికులు

ప్రజాశక్తి - వెదురుకుప్పం: కూటమి ప్రభుత్వం ఆలోచన ఘనమే అని, ఆచరణలో మాత్రం శూన్యంగా వుందని నిర్లక్ష్యం వున్నాయని, పనులు లోపభూయిష్టంగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ కారణంగా పెద్ద ప్రమాదం నుంచి గ్రామస్తులు బయటపడ్డారు. గ్రామస్తుల కథనం మేరకు..

చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గ పరిధిలో వెదురుకుప్పం మండలం , మాంబేడు గ్రామానికి గృహంలో వినియోగానికి నిరంతరం త్రీ ఫేస్ కరెంటు అందించేందుకు కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో కార్వేటినగరం రహదారి నుంచి గ్రామంలోకి రోడ్డుకి ఒకవైపు విద్యుత్ స్తంభాలను గుత్తేదారుడు నాటుకుంటూ వచ్చాడు. పైన విద్యుత్ తీగలు కూడా కొంతవరకు అమర్చాడు. ప్రస్తుతం కురిసిన వర్షాలకు విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగాయి. ఆ సమయంలో అటువైపు ఎవరూ వెళ్లక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్తు లు చెబుతున్నారు. ఈ పనులు లోపభూయిష్టంగా ఉన్నాయని గ్రామస్తు లు ఆరోపిస్తున్నారు. ఈ విద్యుత్ పనులు చిన్నమ్మ రెడ్డి కండ్రిగ, దాట్ల వారి ఇండ్లు, గూబ్బ గుడ్లు, బాంబేడు, హరిజనవాడ ఆది ఆంధ్రవాడ, సింగపూరు ఇండ్లు, ఈ గ్రామాలు మీదుగా ఈ పనులు కొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో చిన్నపాటి ఇండస్ట్రియల్‌ను ప్రోత్సహించడానికి గ్రామాలలో నిరంతరం వ్యవసాయ కరెంట్ ఉండేటందుకు అమర్చు తున్నట్లు ప్రభుత్వ అధికారు లు చెబుతున్నారు. ఇది మంచి పరిణామం అని కొనియాడుతున్నారు.

అధికారుల పర్యవేక్షణ లోపం

- నిబంధనల ప్రకారం రోడ్డు పక్కన నాటిన విద్యుత్ స్తంభాలు సుమారు 25 అడుగుల ఎత్తు ఉంటుంది.
- భూమిలో గుంతలు లోతుగా తీయాలి.
- ఆ విద్యుత్ స్తంభాలను నాటేటప్పుడు రాళ్లు వేయకుండా చుట్టూ మట్టే వేసి బాగా కూర్చాలి.
- విద్యుత్తు లైను క్రాస్ ఉన్న దగ్గర సైడుకు మరో విద్యుత్ స్తంభమో, లేక షేక్ కమ్మీని సపోర్టు ఇవ్వాలి..
- విద్యుత్ స్తంభాల పైన లాగే కరెంటు తీగలు లూజు లేకుండా స్ట్రైయిట్‌గా ఉండాలి

సంబంధిత గుత్తేదారులు నియమాలు పాటిస్తే భవిష్యత్తు కు సమర్థవంతమైన నాణ్యమైన పనులను అందించే వారం అవుతా మని స్థానికులు చెబుతున్నారు. పై స్థాయి అధికారులు నియంత్రణ, పర్యవేక్షణ లేక పోవడంతో పనులు ఇలా లోపభూయిష్టంగా సాగుతున్నాయని స్థానికుల అభిప్రాయం. ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మాంబేడు గ్రామం దాట్లవారి ఊరికి వెళ్లే దారిలో నేలకు ఒరిగిన విద్యుత్ స్తంభం

యథా స్థానంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలంలోని దేవళంపేట కూడలిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి దుండగులు శుక్రవారం రాత్రి నిప్పు పెట్టారు. అఖిలపక్ష నాయకులు ఆందోళన చేశారు. జిల్లా ప్రభుత్వ , నాయకులు ఈ సంఘటన తీవ్రంగా ఖండిం చారు. స్థానిక ఎమ్మెల్యే థామస్ ఆధ్వర్యంలో నాయకులు తిరిగి శుక్రవారం రాత్రి అదే స్థానంలో కొత్త విగ్రహాన్ని ప్రతిష్టించి పూల మాలలు వేసి, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వివిధ పార్టీ నాయకులు అక్కడికి చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న వైసిపి ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు భూమన కరుణాకర్

నిప్పుపెట్టిన వారిని శిక్షించాలి

మండలంలోని దేవళంపేట వాణిజ్య సముదాయంలో ఏర్పాటు చేసిన అంబేద్క ర్ విగ్రహంపై పెట్రోల్ పోసి కాల్చిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన దళిత నాయకులతో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులను కోరారు. ఇది మంచి పద్ధతి కాదన్నా రు. కార్యకర్తలతో కలిసి విగ్రహం ముందు శనివారం నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప, గంగాధర నెల్లూరు వైసిపి ఇన్‌ఛార్జి కృపా లక్ష్మి, చిత్తూరు వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి విజయానందరెడ్డి, ఆ పార్టీ మండల అధ్యక్షులు అమ్మనాగు రెడ్డి పాల్గొన్నారు.

నేరస్థులకు తగిన శిక్ష : ఎంపీ, ఎమ్మెల్యే

చిత్తూరు అర్బన్ : వెదురుకుప్పం మండలం దేవళంపేట వద్ద నూతనంగా ప్రతిష్ఠించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ , చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావుతో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి దుండగులు నిప్పు పెట్టడంపై విచారం వ్యక్తం చేశారు. ఈ చర్యలు ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఘటనపై పోలీసులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నట్లు వివరించారు. జరిగిన సంఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారని నేరస్తులు ఎవరో తేలుస్తారని.. శిక్ష నుంచి తప్పించుకోలేరన్నారు. కూటమి ప్రభుత్వాన్ని చెడు చేయాలని, ప్రజల మధ్య విభేదాలు సృష్టించే ఇలాంటి చర్యలను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదన్నారు. జరిగిన సంఘటనపై సకాలంలో స్పందించి.. రాత్రికి రాత్రే నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై జీడీ నెల్లూరు ఎమ్మెల్యే థామస్‌ని, స్థానిక కూటమి నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు సీఆర్ రాజన్, ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, స్థానిక టిడిపి , కూటమి నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

యథా స్థానంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన నాయకులు

పలమనేరులో రొచ్చురొచ్చుగా మారిన దృశ్యం

రొచ్చు..రొచ్చు..!

- మురికి కుంటను తలపిస్తున్న వైనం
- అపరిశుభ్రంగా బాలాజీ సూపర్ బజారు, బస్టాండ్ ఏరియా

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు పట్టణంలోని నడిబొడ్డున వున్న బాలాజీ సూపర్ బజారు ఏరియా, బస్టాండ్ నడకదారి ప్రాంతం రొచ్చురొచ్చుగా మారాయి. ఇటీవల కురుస్తున్న వర్షానికి మురికి నీరు రొచ్చు గుంతలా మారి పాదచారులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోంది. పలమనేరు పట్టణ నడిబొడ్డున లోతట్టు ప్రాంతమైన ఆర్‌టిసి బస్టాండ్, సూపర్ బజారు ఏరియాలో ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షం నీరు తో పాటు కొట్టుకు వచ్చే చెత్తా, చెదారంతో ఈ ప్రాంతం దుర్గంధ మయంగా మారింది. ఆ మురికి నీళ్లు సమీప నివాసాల్లోకి వెళుతోంది. గతంలో సాఫీగా వర్షపు నీరు వెళ్లేదని రెండేళ్ల క్రితం మున్సిపాల్టీ వారు మున్సిపల్ కాంప్లెక్స్ దక్షిణపు వైపున అంగడి రూములు నిర్మించే సమయంలో కాలువ దిశను మార్చినప్పటి నుండి ఈ సమస్య మొదలైందని స్థానికులు వాపోయారు. అనునిత్యం ఈ ప్రాంతం మీదుగా వందలాది మంది నడిచి వెళుతుంటారు. ఏ కొద్ది పాటి వర్షం పడినా ఈ ప్రాంతం రొచ్చురొచ్చుగా గుంతలా మారడం, మున్సిపాల్టీ వారు పరిశుభ్రం చేయడం పరిపాటి అయింది. కాలువ దిశను సవరిస్తే ఈ సమస్య పరిష్కారమవుతుందని, మున్సిపాలిటీ వారు ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రోగులకు అన్ని రకాల రక్త పరీక్షలు చేయాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సుధారాణి

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైద్యాధికారులు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: వర్షాకాలాన్ని దృష్టిలో వుంచుకుని పిహెచ్‌సిలకు వచ్చే రోగులకు అన్ని రకాల రక్త పరీక్షలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టరు సుధారాణి ల్యాబ్ టెక్నీషియన్లను ఆదేశించారు. శనివారం జిల్లాలోని ల్యాబ్ టెక్నీషియన్లకు వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ రాబోవు సీజన్ వర్షాకాలం కావడంతో అన్ని రకాల జ్వరా లకు రక్త పరీక్షలు అవసరమని పీహెచ్సీలకు వచ్చే ఓపీ సంఖ్యలో 15 శాతం తప్పనిసరిగా అన్ని రకాల రక్త పరీక్షలు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఫీల్డ్ సిబ్బంది ఇంటింటికి వెళ్లినప్పుడు జ్వరపు కేసులు అన్నింటికీ ఆర్‌డిటి కిట్ ద్వారా రక్తపరీక్ష చేసి పాజిటివ్ వస్తే చికిత్స ఇప్పించాలన్నారు. ల్యాబ్ టెక్నీషియన్లు ప్రతిరోజూ ఎల్ ఫార్మ్‌లో ఆరోగ్య సేవలను అప్‌డేట్ చేయాలన్నారు. జిల్లా మలేరియా అధికారి శ్రీ వేణుగోపాల్ మాట్లాడుతూ మలేరియా, డెంగీ, మెదడు వాపు వ్యాధి, చికెన్ గున్యా ,ఫైలేరియా నివారణకు ముందస్తు జాగ్రత్తగా దోమలు పుట్టకుండా చూడటం, లార్వాలను పూర్తిగా నాశనం చేయటం వంటివి చేయాలని సూచించారు. పరిశుభ్రత పాటించడం వంటి వాటిపై ప్రతి గ్రామంలో ఫీల్డ్ స్టాఫ్ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. డాక్టర్ వెంకట ప్రసాద్ మాట్లాడు తూ అన్ని రకాల అనుమానిత కేసులకు గల్ల పరీక్ష చేయించి పాజిటివ్ వస్తే వెంటనే చికిత్స ప్రారంభించాలన్నారు. చివరిగా సుఖ వ్యాధులద్వారా వచ్చే వ్యాధులపై ఐఈ సి మెటీరియల్ లాంచ్ చేసి అందరికీ డిస్ట్రిబ్యూట్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపి డాక్టర్ ప్రవీణ, పీహెచ్‌సీల ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

ఎడతెరిపి లేని వర్షం

- సోమలలో పొంగి పొరలుతున్న వాగులు, వంకలు
- స్తంభించిన రాకపోకలు
- గంగవరంలో నిండు కుండలా చెరువులు

పజాశక్తి- సోమల: సోమల మండలంలో శుక్రవారం రాత్రి 12 గంటల నుండి శనివారం ఉదయం 10 గంటలు వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షం కారణంగా మండలంలోని పెద్ద ఉప్పరపల్లి , ఆవులపల్లి, అన్నెమ్మ గారి పల్లి తదితర పంచాయతీలలో చెరువులు, కుంటలు జలకళతో నిండి వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి. గార్గేయ నది ఉధృతంగా ప్రవహిస్తూ పరవళ తొక్కుతోంది. కాగా గత ఏడాది అక్టోబర్‌లో కురిసిన భారీ వర్షానికి పెద్ద ఉప్పరపల్లి నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మీదుగా బసవ పల్లి వేటూరు మార్గానికి వెళ్లే దారిలో గార్గేయ నదిపై నిర్మించిన తాత్కాలిక వంతెన వరద ఉధృతికి కొట్టుకుపోయింది. కూటమి ప్రభుత్వం నూతన తాత్కాలిక వంతెన ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేసి తాత్కాలిక వంతెన నిర్మించారు. మరుసటి రోజే భారీ వర్షం కురవడంతో వంతెన కొట్టుకుపోయింది. వరద ఉధృతి తగ్గిన తరువాత తిరిగి 16 లక్షల రూపాయల నిర్మాణంతో పైపులు వేసి మట్టి రోడ్డును నిర్మించారు. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గార్గేయ నది ఉధృతికి మట్టి రోడ్డు కొట్టుకుపోవడంతో పెద్ద ఉప్పరపల్లి నుండి బసవ పల్లి మీదుగా రాకపోకలు నిలిచిపోయాయి. పలమనేరుకు కూడా ఇదే మార్గంలో బస్సులు తిరుగుతుంటాయి. అయితే వంతెన కొట్టుకుపోవడంతో రాకపోకలు ఆగిపోయాయి. పెద్ద ఉప్పరపల్లి నుండి పెద్ద దేవల కుప్పం మార్గంలో చౌడేపల్లికు వెళ్లే దారిలో పెద్దవంక వర్షం కారణంగా ఉధృతంగా రోడ్డుపై ప్రవహించడంతో చౌడేపల్లికి రాకపోకలు ఆగిపోయాయి. ఆవుల పల్లె సీతమ్మచెరువు మరవ వద్ద వర్షపు నీటి ఉధృతి కారణంగా ఆవుల పల్లె నుండి పెద్ద ఉప్పరపల్లి కు వెళ్లే ప్రధాన రహదారిపై వర్షపు నీరు భారీగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గార్గేయ నది ఉధృతి కారణంగా కొత్తూరు మార్గంలో రోడ్డుపై నీరు ప్రవహిస్తూ ఉండడంతో పట్రపల్లెకు రాకపోకలు నిలిచిపోయాయి.

భారీ వర్షం వంకలు వాగులు, ఉధృతిగా ప్రవహిస్తూ ఉండడంతో సరస్వతిపురం వద్ద గ్రామస్తులు తాత్కాలిక వంతెన కొట్టుకుపోకుండా వంకకు ఇరువైపులా ఉన్న చెట్లను ముళ్ళ కంపలను తొలగించి నీరు సజావుగా ప్రవహించేందుకు చర్యలు తీసుకున్నారు.

నంజంపేట పొదలకుంటపల్లి మార్గమధ్యంలో దలవాయి చెరువు వద్ద తూముకు గండిపడి గతంలో చెరువు కట్ట కొట్టుకుపోవడంతో నూతన తాత్కాలిక మట్టి వంతెన నిర్మించారు. రాత్రి కురిసిన వర్షానికి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంతెన కూడా కొట్టుకుపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు తెలిపారు.

మండలంలో మొత్తం శుక్రవారం రాత్రి 70.4 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

బసవపల్లికి వెళ్లే రహదారిలో తెగిన తాత్కాలిక మట్టి కల్వర్టు

ఉధృతంగా ప్రవహిస్తున్న పెద్దవంక

నిండుకుండలా చెరువులు

వర్షం కారణంగా చెరువులు నిండు కుండలా మారాయి. కట్టలు మరవల వద్ద కూడా ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయని ఇరిగేషన్ అధికారులు పరిశీలించి కట్టలు తెగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

తాత్కాలిక వంతెనల స్థానంలో శాశ్వతంగా బ్రిడ్జిలు నిర్మించాలని అప్పుడు గాని తమ కష్టాలు తీరే పరిస్థితి లేదని నాలుగు పంచాయతీల ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల అవస్థలను బాధలను గుర్తించి అవసరమైన చోట వంతెనలు నిర్మించి చెరువుల కట్టలు మరవల వద్ద పరిస్థితిని సమీక్షించి బాగు చేయాల్సిన అవసరం వుంది.

పలమనేరు రూరల్ (గంగవరం): గంగవరం మండలంలో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురడంతో రెండోసారి చెరువులు, కుంటలు నిండుకుండల్లా తొణికిసలాడు తున్నాయి. శుక్రవారం రాత్రి 9 గంటలకు మొదలైన వర్షం తెల్లవారి ఏడు గంటల వరకు జోరుగా కురవడంతో రైతులు, మహిళలు ఇళ్లకే పరిమితమయ్యారు. ముఖ్యంగా పాడి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. తెల్లవారి ఏడు గంటల లోపే పాలు పిండి డెయిరీలకు సరఫరా చేసే నేపథ్యంలో వర్షం ఎక్కువ కావడంతో జనజీవనం ఇబ్బందులు పడ్డారు. కీలపల్లి పంచాయతీ బాలేపల్లి సమీపాన చెక్ డ్యాం దిగిపోవడంతో

గంగవరం మండలం చెరువుల్లోకి చేరుతున్న వర్షపు నీరు

వు తగ్గుముఖం పట్టడంతో రైతులు పొలాల వైపు వెళ్లారు. ఏడాది సక్రంగా వర్షాలు పడుతుండడంతో వరి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పశువులకు పశుగ్రాస కొరత లేకుండా వర్షం పడుతోంది. పాడి రైతులు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

చిత్తూరు అర్బన్ : చిత్తూరు జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేని వర్షం పడడంతో జిల్లా వ్యాప్తంగా ప్రధానంగా పుంగనూరు నియోజకవర్గంలో భారీ వర్షంతో కుంటలు చెరువులు నిండిపోయాయి.. ఎప్పుడు తెగిపో తాయో అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.. ఇరిగేషన్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు పేర్కొన్నారు. శనివారం ఆయన చిత్తూరు లో విలేకరులతో మాట్లా డుతూ ఇప్పటికే చాలా చోట్ల రహదారులు తెగిపోయి రాకపోకలు నిలిచిపోవడం జరిగింది.చెరువులు కుంటలు కూడా పూర్తిగా నిండి పోవడంతో ఎప్పుడు ఏమి ప్రమాదం జరుగుతుందో తెలియని స్థితిలో రైతులు, ప్రజలు ఆందోళనలో ఉన్నారన్నారు. సదం, సోమల చౌడేపల్లి మండలాల్లో భారీ వర్షం వల్ల రైతులకు పంట పొలాలు కూడా దెబ్బతిన్నాయని, దళితులు, పేదలు నివసిస్తున్న కాలనీలో గ్రామాలు నీటమునిగాయని తెలిపారు. రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు ఈ వర్షాల ప్రభావాన్ని ముందుగానే గ్రామాలకు ప్రజలకు తెలిపి అప్రమత్తం చేయాలని కోరారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి స్థానిక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆదేశించాలన్నారు. రాత్రిలో పడే వర్షం వల్ల ఎవరికి తెలియదని అధికారులు ముందస్తుగానే క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. చిత్తూరు కార్పొరేషన్ నీవానది పరివాహక ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని తెలిపారు మండలాల్లో సిపిఎం కార్యకర్తలు కూడా ఎక్కడ ఏది జరిగినా ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. వర్షాలు వల్ల రైతులు నష్టపోయిన పంటలకు రెవెన్యూ అధికారులు వ్యవసాయ అధికారులు సర్వే చేసి వారికి వచ్చే విధంగా ప్రభుత్వానికి నివేదికల పంపాలని కోరారు. అన్ని మండలాల్లో కార్యాలయాల్లో సహాయక చర్యలు చేపడానికి ఏర్పాట్లు చేయాలని కోరారు.

6,777 మందికి ఆటో మిత్ర లబ్ధి

- రూ.10.16 కోట్లు జమ
- కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: చిత్తూరు జిల్లాలో 6,777 మందికి ఆటో మిత్ర ద్వారా రూ.10.16 కోట్లు జమ చేసినట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. చిత్తూరు లోని నాగయ్య కళా క్షేత్రంలో చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని 'ఆటో డ్రైవర్ సేవ'లో కార్యక్రమాన్ని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, నగర మేయర్ అముద, చుడా ఛైర్మన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సివిఆర్ రాజన్, మొదలియార్, కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజలు కూటమి ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఆటో డ్రైవర్లు స్వయం కృషితో ఉపాధి సృష్టించుకొని చరిత్ర సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అన్ని ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తోందన్నారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం అందించిన రూ.15 వేలు ఆర్థిక సాయం కుటుంబ అవసరాల కోసం వినియోగించుకునే అవకాశం లభించిందన్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకునే బాధ్యత కూటమి ప్రభుత్వంపై వుందన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ అర్హులైన వారు లబ్ధిదారుల జాబితాలో లేకపోతే సమస్యను పరిష్కరించి వారిని లబ్ధిదారుల జాబితాలో చేర్చుతామని వివరించారు. ఆటో, మాక్సి, క్యాబ్ డ్రైవర్లు క్రమశిక్షణగా ఉండాలని, ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించవద్దన్నారు. జిల్లాలో సుమారు 6,777 మంది లబ్ధిదారులకు 10.16 కోట్ల రూపాయలు వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ చేశారని తెలిపారు. త్వరలో రవాణా రంగంలో ప్రభుత్వం మంచి మార్పులు తీసుకురావడానికి చర్యలు చేపడుతోందని తెలిపారు. ఆటో డ్రైవర్లకు తక్కువ వడ్డీతో, రుణం అందించడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టనుందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి వెళ్లినా ఎన్నికల హామీ నేరువేరుస్తున్నామన్నారు. చిత్తూరు నియోజకవర్గ పరిధిలో 1,402 మంది లబ్ధిదారులకు రూ . 2,10,30,000 లు మెగా చెక్కును పంపిణీ చేశారు. అనంతరం వర్చువల్ విధానం ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని తిలకించారు. అంతకు ముందు చిత్తూరు గాంధీ విగ్రహం నుండి నాగయ్య కళాక్షేత్రం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిటిసి నిరంజన్ రెడ్డి, జడ్‌పి సీఈవో రవి కుమార్ నాయుడు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్‌ను అందిస్తున్న ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, కలెక్టర్ సుమిత్‌కుమార్

మహిళలకు భద్రత ఏది?

ప్రజాదృష్టి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: అర్ధరాత్రి ఒంటరిగా మహిళలు తిరిగినప్పుడే స్వాతంత్రం వచ్చినట్లని చెప్పిన బాపూజీ మాట ఏమిటో కాని.. స్వాతంత్ర్యం వచ్చి 79 సంత్సరాలు గడుస్తున్నా పగటిపూటే మహిళలు, చిన్నారులు, యుక్త వయసు బాలికలు భయం..భయంగా తిరగాల్సి వస్తోంది. పాలకులు, పోలీసుల వైఫల్యమా..? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. జిల్లా కేంద్రమైన చిత్తూరుకు చెందిన బాలిక సామూహిక అత్యాచార ఘటనే ఇందుకు నిదర్శనం..'పోలీస్ శాఖ పటిష్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నాం.. సీసీ కెమెరాల నిఘా పెరిగింది. డ్రోన్ కెమెరాల నిఘా నుండి తప్పించుకోవడం అసాధ్యం..తరచూ చెబుతున్న మాటలివి.. గత నెలలో పలమనేరు గంటా ఊరుకు చెందిన ముస్లిం మైనార్టీ మహిళ భర్త వేధింపులు భరించలేక పోలీసులను ఆశ్రయిస్తే ఫోన్ నెంబర్ ఆధారంగా వేధించడంతో పాటు అత్యాచారం చేసిన సంఘటన బాధితురాలు ఫిర్యాదుతో ఆలస్యంగా వెలుగు చూసింది. గత నెల 15వ తేది చిత్తూరు పీవికెయన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుకవైపు ఉన్న అటవీ ప్రాంతంలో వాకింగ్ చేస్తున్న మహిళ మెడలో గొలుసు లాక్కెళ్లారు. ఈ ఘటనలో మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి నిందితుడిగా పోలీసులు గుర్తించి జైల్‌కు పంపారు.

ఇలా ఒక్కటేమిటి జిల్లాలో అనేక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. పోలీస్ నిఘా అంత పటిష్టంగా ఉంటే మహిళలపై అఘాయిత్యాలు ఎలా జరుగుతున్నాయనేది అంతుచిక్కని రహస్యం. గత నెలలో జిల్లాలో మహిళా మిస్సింగ్ కేసులు 8కి పైగా నమోదు కావడం బంగారుపాళ్యంలో గత నెల చివరి వారంలో ఒకే రోజు మహిళ మిస్సింగ్ కేసులు రెండు, జిల్లా కేంద్రంలో మూడు ఇలా జిల్లా వ్యాప్తంగా మహిళా మిస్సింగ్ కేసునమోదు అవుతున్నాయి. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు వ్యసనాలకు బానిసలుగా మారుతున్న యువత రోడ్లపై ద్విచక్రవా హనాల్లో 'రయ్..రయ్'మంటూ విప రీత మైన శబ్దాలు చేస్తూ మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు, యువతులు రోడ్లపై నడిచేందుకు ఇబ్బందిపడుతున్నారు. చీకటి పడితే గ్రామాలు, పట్టణ శివారల్లో గంజాయి పొగ గుప్పుమంటోంది.

ఇక జిల్లా కేంద్రంలో వెలుగు చూసిన బాలికపై అత్యాచార ఘటనలో కాసేపు ఆహ్లాదం, వ్యాయామం కోసం వెళ్లే పార్కులు కూడా సురక్షితం కాకుండా పోయాయి. ఈ ఘటనలో బాలికలు, మహిళలు పార్కుల వైపు ఒంటరిగా వెళ్లేందుకు భయపడుతున్నారు. బాలికపై అత్యాచారం ముకంబట్టు నగర వనంలో గత నెల 25వ తేది చోటు చేసుకుంటే 29వ తేదీ కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు ప్రకటించారు. 30 వ తేది అదనపు సెక్షన్లు జత చేశారు. నిందితులను సంఘటన జరిగిన రోజే స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు సాక్షా ధారాలతో సహా చెబుతున్నారు. పోలీసుల విచారణలో నిందితుల సెల్‌ఫోన్లలో కొందరి వీడియోలు, ఫొటోలు ఉన్నట్లు తెలుస్తోంది. పట్టుబడ్డ నిందితులకు ఇది కొత్తమేమికాదు.. ఇలాంటి నేరాలు ఎన్నో చేశారు. మొదట్లోనే కట్టడి చేసివుంటే ఇంతటి ఘోరం జరిగేది కాదు. నిన్నటి రోజు శుక్రవారం నిందితులను ఎస్‌పి కార్యాలయం నుండి కోర్టు వరకు నడిపించుకుంటూ తీసుకెళ్లి అప్పగించారు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోక ముందే జాగ్రత్తలు తీసుకుంటే ఇలాంటివి పునావృతం కావు. యువత చెడుమార్గాల వైపు చూడకుండా గంజాయి, ఇతర మత్తుపదార్థాలను కట్టడి చేయాలి. విద్యాసంస్థలు, పార్కుల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలి. ఆర్‌టిసి బస్‌స్టాండ్, బస్‌స్టాపుల వద్ద నిఘా ఉంచాలి. రాత్రి సమాయాల్లో గస్తీ పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

2 కిలోల గంజాయి స్వాధీనం

- ఏడుగురిపై కేసు
- ఆరుగురు అరెస్టు..ఒకరు పరారీ

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: 60 వేల రూపాయలు విలువ కలిగిన గంజాయి స్వాధీనం చేసుకుని ఏడు గురిపై కేసు నమోదు చేశామని సీఏ శ్రీనివాసులు తెలిపారు. శనివారం అరగొండ రోడ్లో సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆరుగురు గంజాయి విక్రయదారులు గంజాయిని తరలిస్తూ పట్టుబడ్డారు. వారిని అదుపులో తీసుకుని విచారించగా చిత్తూరు ఇరువారానికి చెందిన అల్లాబక్షక్ వద్ద నుండి గంజాయిని కొనుగోలు చేసి గ్రామాల్లో విక్రయిస్తున్నానని అంగీకరించాడన్నారు. తనిఖీలు చేపట్టగా వారి వద్ద నుండి రెండు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని దాని విలువ 60 వేల రూపాయలు వుంటుందన్నారు. తవణంపల్లి మండలం గాజులపల్లికి చెందిన మురళి కుమారుడు మాధవ, ఐరాల మండలం గుండుపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు కుమారుడు నరసింహులు, బంగారుపాలె ం మండలం టీ మిట్టూరుకు చెందిన నాగభూషణం కుమారుడు విగ్నేష్, సదకుప్పం గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం కుమారుడు హరీష్, తవణంపల్లి మండలం ఈ చినేరి గ్రామానికి చెందిన పాలక్షయ కుమారులు జీవ, బంగారుపాలెం మండలం నల్లం గాడు గ్రామానికి చెందిన చిన్నయ్య కుమారుడు కబిలను అదుపులో తీసుకున్నామని తెలిపారు. వారి వద్ద వున్న గంజాయిని స్వాధీనం చేసుకుని అక్రమ మత్తుపదార్థాల కేసు నమోదు చేశామని తెలిపారు. చిత్తూరుకు చెందిన అల్లాబక్షక్ పరారీలో ఉన్నాడని అతనిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామని పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ ప్రసాద్, డిప్యూటీ తహశీల్దారు బాబు, హెడ్ కానిస్టేబుల్ బాబు, విఆర్‌ఓ హేమచంద్ర, పలువురు పోలీసులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో గంజాయి విక్రయ నిందితులు

జోరు వర్షం..

- గ్రీన్ అంబాసిడర్ల విధులు
- మున్సిపాల్టీకి ప్రత్యేక పురస్కారం

ప్రజాశక్తి -పలమనేరు: చిత్తూరు జిల్లా పలమ నేరు మున్సిపాల్టీలో శనివారం ఉదయం వేకువ జామున నుండి ఉదయం 8 గంటల వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. వర్షం పడుతున్న సమయంలో కూడా ఏమాత్రం సంకోచిం చకుండా పారిశుధ్య కార్మికులు తమ విధులను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పుర ప్రముఖులు వారు చేస్తున్న సేవలను కొనియాడారు. పలమనేరు మున్సిపాల్టీ పరిధిలో ఇలా పారిశుధ్య కార్మికులు తమ విధులు నిర్వర్తించడం వల్ల మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపడం వల్ల పలమనేరు మున్సిపాలిటీకి పారిశుధ్యంలో అవార్డు లభించింది.

జోరు వర్షంలోనూ విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు

గురువులకు గురుదక్షిణ

-కళావేదిక డైట్‌కు అంకితం

ప్రజాశక్తి -కార్వేటినగరం: ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులకు భారీ స్థాయిలో గురుదక్షిణ అందించారు. ఈ సందర్భంగా డైట్ పూర్వ విద్యార్థి, ఎస్టీయూ రాష్ట్ర నాయకులు గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా విద్యాశిక్షణ కేంద్రం డైట్లో 1985-86వ సంవత్సరం ఉపాధ్యాయశిక్షణ పొంది నేడు ఉపాధ్యాయులుగాను, ఇతర హోదాల్లో పనిచేస్తున్న నాటి విద్యార్థులు నేడు గురుదక్షిణగా సుమారు రూ. 6లక్షల అంచనా వ్యయంతో కళావేదికను నిర్మాణం చేపట్టి నేడు డైట్లో నిర్వహించనున్న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా అంకితం చేయనున్నారని తెలిపారు. 1985లో ఉపాధ్యాయ శిక్షణ పొందిన తాము ప్రార్థనా సమావేశాన్ని అప్పటికే మామిడి చెట్టు కింద నిర్మాణం చేపట్టిన ఒక గట్టుపై నిర్వహించుకునేవారమని అప్పటి నుంచి ప్రార్థనా సమావేశ ప్రాంగణం ఎటువంటి అభివృద్ధి లేకుండా శిథిలావస్థలో వుండన్నారు. దీంతో పూర్వ విద్యార్థుల నూతన ప్రార్థనా మందిర ప్రాంగణ నిర్మాణం చేయాలన్న దృఢ సంకల్పంతో విరాళాలు సేకరించి నిర్మాణం చేసిన కళావేదికను ఆదివారం డైట్కు అంకితం చేస్తున్నారు. ఈ వేదిక నిత్యం ప్రార్థన సమావేశంతో పాటు ఇతర విద్యాసంబంధ సమావేశాలకు, కళా సాహిత్య కార్యక్రమాలు నిర్వహణకు వీలుగా కళావేదిక నిర్మించి తాము చదువుకున్న విద్యాసంస్థకు నాటి శిష్యులే నేటి గురువులుగా గురుదక్షణగా, వావించి డైట్ ప్రిన్సిపాల్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వరలక్ష్మితో ప్రారంబోత్సవం చేయనున్నామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న రమేష్ డ్యూటీ ముగించుకుని శుక్రవారం రాత్రి పలమనేరులో ఇంటికి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. ఇరికిపెంట సమీపంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం రమేష్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్కు కాలు, ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. ఎదురు వాహనంలోని ఓ వ్యక్తికి కూడా స్వల్ప గాయాలైనట్టు సమాచారం. గాయపడ్డ ఇద్దరిని 108 వాహనం ద్వారా మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించినట్లు, ప్రమాద ఘటనపై సోమల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్రైం న్యూస్

పట్టపగలే భారీ చోరీ

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం ఇరికిపెంట పార్వతీ నగర్ లో రాణెమ్మ అనే వ్యవసాయ రైతు ఇంటిలో పట్టపగలు దొంగలు పడి బంగారం నగదు ద్రువపత్రాలను దోచుకెళ్లారు. రాణెమ్మ తమకున్న వ్యవసాయ పొలంలో వ్యవసాయం చేయిస్తూ పశువులను మేపుకుంటూ జీవనం సాగిస్తూ ఉంది. ప్రతిరోజు లాగే శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో పశువులను మేత కోసం తన వ్యవసాయ పొలం వద్దకు తోలుకు వెళ్ళింది. సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఇంటి వద్దకు పశువులను కట్టి చూస్తే తలుపులు తీసి ఇంటిలోకి వెళ్లి చూడగా వస్తువులన్నీ చిందరవందరగా కనిపించాయి. వేసిన తలుపులు వేసినట్టే ఉండగా కిటికీలో నుండి దొంగలు ప్రవేశించి బీరువాలో బంగారం నగదు బాండ్ పేపర్లు ఇతర ధ్రువపత్రాలను దోచుకు వెళ్లినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్సై శివశంకర్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించినట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

డివైడర్‌ను ఢీకొన్న ద్విచక్ర వాహనం

వ్యక్తి మృతి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: డివైడర్ ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి మండలంలోని కేజీ సత్రం వద్ద చోటు చేసుకుంది. సిఐ శ్రీనివాసులు కథనం మేరకు.. పాలసముద్రం మండలం ఆముదాలవలసకు చెందిన రాము చంద్రయ్య శెట్టి కుమారుడు కోదండ రాము (42) తన ద్విచక్ర వాహనంలో స్వగ్రామం నుండి బెంగళూరుకు వెళుతూ కేజీ సత్రం వద్ద డివైడర్ను ఢీకొన్నాడు. ఈ సంఘటనలో అతనికి తలకు తీవ్రమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బంగారుపాళెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని సామగుటపల్లికి చెందిన ముత్తు భార్య లక్ష్మి కుప్పం పట్టణంలోని వజ్జలేటి శెట్టి వీధిలో అద్దె ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. 3 రోజులుగా లక్ష్మి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆమె కోసం వెతికిన ఫలితం లేకపోయింది. అయితే 3 నెలలుగా లక్ష్మి అద్దె కు ఇల్లు తీసుకుని తరచూ వచ్చిపోయేదని విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఇంటి తలుపులు పగలగొట్టి చూడగా లక్ష్మీ అప్పటికే ఫ్యాన్కు ఉరి వేసుకుని మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన

13 మందికి జరిమానా

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: చిత్తూరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ నిర్వహించిన వాహన తనిఖీల సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 13 మంది వ్యక్తులు పట్టుబడ్డారు. 13 మందిని శనివారం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి కుమారి ఉమాదేవి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.1లక్ష30వేల రూపాయలు జరిమానా విధించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాటిని పాటించకపోతే భారీ జరిమానాలు తప్పవని, మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ఇది వాహనదారుల ప్రాణాలకు మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ హెచ్చరించారు.

గరుడ వాహనంపై గోవిందుని విహారం

ప్రజాశక్తి - ఎస్ ఆర్ పురం : గరుడ వాహనంపై గోవిందుడు విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. మండ లంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ 49 కొత్త పల్లి మిటలో ప్రతి ఏడాది పెరటాశి నెల మూడవ శనివారం వేడుకలలో భాగంగా శనివారం ఆల య పూజారి కుమార్ , హేమాద్రి శాస్త్రోహంగా బాల గణపతి హోమం, అభిషేకం నిర్వహించి అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ డివి డిల్లయ్య కుమారులు విష్ణు ప్రసాద్ పవన్ కుమార్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక ఆహ్వానితులు చిత్తూరు వైకాపా ఇంచార ఎంసీ విజయనందరెడ్డి, వైసిపి నాయకులు ఆనగంటి హరికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు . , కేరళ వాయిద్యం నడుమ అంగరంగ వైభవంగా స్వామి వారిని ఊరేగించారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువత, మహిళలు ,పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పిహెచ్‌సిలో బోరు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు: మండలంలోని తూగుండ్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ థామస్ చొరవతో తాగునీటి నీటి సమస్య పరిష్కారమైంది. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొత్తగా బోరు ఏర్పాటు చేశారు. ఇటీవల స్థానిక టిడిపి నాయకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీటి సమస్య ఉందని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వెంటనే నీటి బోరు మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీబాబు, జిల్లా టిఎన్టియుసి అధికార ప్రతినిధి జీవరత్నం, మాజీ పిహెచ్సి చైర్మన్ నరసింహనాయుడు, టిడిపి మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అతీహార్ అలీ, టిడిపి గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి సంపత్, టిడిపి గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర, తూగుండ్రం పి హెచ్ సి డాక్టర్ ప్రవీణ్, పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే సత్కారం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : ఆటో డ్రైవర్ల ఆర్థిక కష్టాలు తీర్చే మంచి ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకానికి హర్షం వ్యక్తం చేస్తూ నగరంలోని ఆటో డ్రైవర్లు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వారి కార్యాలయం ప్రజాదర్బార్లో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లను ఎమ్మెల్యే సన్మానించారు. తమ సంక్షేమం కోసం ఆలోచించి మంచి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆటో డ్రైవర్లకు మిఠాయిలు తినిపించారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు సీఆర్ రాజన్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, టిడిపి నగర అధ్యక్షుడు నరేష్, నాయకులు మోహన్ రాజ్, వెంకటేష్ యాదవ్, శరత్, పచ్చయప్ప, ఉదయ్ కుమార్, లీలావతి పాల్గొన్నారు.

కెనమాకులపల్లికి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు

ప్రజాశక్తి -శాంతిపురం: శాంతిపురం మండలం కెనమాకులపల్లి గ్రామ పంచాయతీ, స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర స్థాయి అవార్డుకి ఎంపికైందని ఈ నెల 6 వ తేదీ విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారని ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ శాంతిపురం లోని అన్ని గ్రామాలను చెత్త రహిత గ్రామాలుగా చేసేందుకు ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ శాంతిపురం మండలం గా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ ప్రణాళికను తయారు చేసినట్లు తెలిపారు. దీనికి గాను 80 లక్షల విలువతో ప్రతి గ్రామపంచాయతీ కి, మూడు లక్షల విలువగల ఎలక్ట్రికల్ ఆటోలు మంజూరు చేశారని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలోనూ అవసరం మేరకు క్లాప్ మిత్రాలను నియమించుకుని మండలం మొత్తం 60 మంది క్లాప్ మిత్రాలను నియమించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ విప్, శాసన మండల సభ్యులు కంచర్ల శ్రీకాంత్, కలెక్టర్, ప్రాజెక్టు డైరెక్టర్ కడ కుప్పం వారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలంలోని కంభంపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న దాసార్లపల్లి గ్రామంలో గ్రామస్థుల సారథ్యంలో ముత్యాలమ్మ, తిరుపతి గంగమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవం 03-10-2025 శుక్రవారం నుండి 05-10-2025 ఆదివారం వరకు మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారంఉదయం 6 గంటల నుండి 6.30 గంటల మధ్య శుభ కన్యాలగ్నంలో విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ, జ్వాలాదర్శనం వంటి పుణ్యకార్యాలతో ప్రారంభమైందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మహా స్నపనం, శిఖరన్యాసం, మంత్రహోమాలు, దీపస్తంభ ప్రతిష్ఠ వంటి శాస్త్రోక్త కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గాలిగోపురం ప్రతిష్ట చేశారు. సాయంత్రం గంటలకు గణపతి, మహాకాళి, సరస్వతి, మహాలక్ష్మి హోమాలు, శయ్యాధివాసం నిర్వహించారు. పురోహితులు దాసార్లపల్లి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సున్నం సరఫరాకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: పట్టు పరిశ్రమ చిత్తూరు జిల్లాలోని పట్టు రైతులకు (క్రిమిసంహారక మందు) నాణ్యమైన సున్నం (హైడ్రేటెడ్ లైమ్) సరఫరా చేయడానికి జెసి, డిపిసి చైర్మన్, చిత్తూరు ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లాలోని పట్టు రైతులకు స్పెసిఫికేషన్స్‌తో నాణ్యమైన సున్నం (హైడ్రేటెడ్ లైమ్)కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పట్టు పరిశ్రమ శాఖ సంయుక్త సంచాలకులు పద్మమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సున్నపు పొడి నాణ్యమైందిగా ఉండాలని, క్షారత 5 పిహెచ్, 10 కాల్షియం ఆక్సైడ్ కంటెంట్: 60 శాతం, సున్నపు పొడి స్వచ్ఛత 70 శాతం, ప్యాకింగ్ స్పెసిఫికేషన్లు:. 250 గేజ్ ఎల్ఎల్డిపి కవరుతో ప్యాక్ చేయబడిన 1 కిలోల ప్యాకెట్లు 20 కిలోల సున్నం హెచ్‌ఎపిఇ నేసిన బస్తాలలో చక్కగా ప్యాక్ చేయాలని సూచించారు.నీ నెల 6వ తేదీ నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమై, చివరి తేది 13 (ఉదయం 10.30 నుండి సాయంత్రం 5గంటల వరకు) ముగుస్తుందన్నారు. ఆసక్తి కలిగిన సంస్థల యజమానులు ఆథరైజ్డ్ కంపెనీ నుండి దరఖాస్తు ఫారం కోసం రుసుం రూ.2 వేలు, ఇఎండి రూ.50 వేలు చెల్లించి వారి కొటేషన్లను, దరఖాస్తులను జిల్లా పట్టుపరిశ్రమ అధికారి, చిత్తూరు వారి కార్యాలయంలో అందించాలని సూచించారు. సున్నం పొడి, క్రిమిసంహారక మందులు సరఫరాకు దరఖాస్తులు స్వీకరించడానికి ప్రత్యేక డబ్బాను జిల్లా పట్టు పరిశ్రమ అధికారి వారి కార్యాలయం, ఇరువారం, చిత్తూరులో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి - రొంపిచర్ల: పులిచెర్ల మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ ద్వారా అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఎంఈఓలు సి. సిద్ద రామయ్య, పోకల తాతయ్య తెలిపారు. ఎలాంటి విద్యార్హత లేకుండా నేరుగా 10వ తరగతి ఓపెన్ స్కూల్ ద్వారా పరీక్షలు రాయవచ్చన్నారు. శనివారం ఓపెన్ స్కూల్ ప్రవేశానికి ర్యాలీ నిర్వహించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిడిపివో, అంగన్‌వాడీ టీచర్లకు అభినందనలు

అభినందిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

ప్రజాశక్తి -ఐరాల: పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల సిడిపివో నిర్మలా, వైఎస్ గేటు అంగన్‌వాడీ టీచర్ ఎం రాధారాణిలను ఎమ్మెల్యే మురళీమోహన్ అభినందించారు. శనివారం సాయంత్రం చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బెస్ట్ సిడిపివోగా ఎంపికైన ఐరాల సిడిపివో నిర్మలను, బెస్ట్ అంగన్ వాడీ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన వైయస్ గేటు అంగన్‌వాడీ టీచర్ ఎం రాధారాణిలను ఎమ్మెల్యే శాలువతో సత్కరించి అభినందించారు. వీరు ఈ నెల 6వ తేదీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఉత్తమ సిడిపివోగా, ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా అవార్డులు అందుకోనున్న క్రమంలో వీరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సేవలో అంకితభావంతో పనిచేస్తున్న అంగన్‌వాడీ సిబ్బందికి ఇలాంటి గుర్తింపు రావడం గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

'ఫియర్‌లెస్ ఫైటర్స్'కు ఘన విజయం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలంలోని ఎం కొత్తూరు గ్రామ పంచాయతీ చంద్రమౌళి అలియాస్ రాజారెడ్డి సర్పంచ్ ఆధ్వర్యంలో మూడు రోజులకు కొనసాగిన క్రికెట్ టోర్నమెంట్‌లో శనివారం కమ్మనపల్లి గ్రామ పంచాయతీకి చెందిన 'ఫియర్‌లెస్ ఫైటర్స్' టీం విజేతగా నిలిచింది.ఈ విజేత టీంలో శివకుమార్, సంతోష్, సందీప్, రాజ్ కుమార్, హేమంత్ వంటి ప్రతిభావంతులైన ఆటగాళ్లు తమ క్రీడా నైపుణ్యాన్ని మెరిపించి జట్టుకు విజయం చేకూర్చారు.ఈ సందర్భంగా, విజేత టీంకు మొత్తం రూ.30,000 నగదు ప్రైజ్. ట్రోఫీని వైసిపి రాష్ట్ర ఎంపీపీ సంఘం అధ్యక్షుడు, బైరెడ్డిపల్లి మండల ఎంపీపీ మొగసాల రెడ్డప్ప స్వయంగా అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైసిపి రాష్ట్ర కార్యదర్శి మొగసాల కృష్ణమూర్తి కుమారుడు, మొగసాల రాజు గెలుపొందిన క్రికెట్ జట్టును అభినందించారు. గెలిచిన టీం, మొగసాల రెడ్డప్ప కి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించింది.ఈ సందర్భంగా రెడ్డప్ప మాట్లాడుతూఇలా యువతను క్రీడల ద్వారా ప్రోత్సహించేందుకు నా వంతు సహాయం ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రమౌళి అలియాస్ రాజా రెడ్డి , పలువురు వైసిపి నాయకులు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి -కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వేటినగరంలో రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఉమాపతి కుటుంబ సభ్యులు కిషోర్, కిరణ్‌కుమార్‌లు పెరటాసి మాసం మూడవ శనివారాన్ని పురస్కరించుకుని అన్నదానం చేశారు. ఉదయం పళ్లు , స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఇరిగేషన్ అధికారి ఉమాపతి మాట్లాడుతూ పెరటాసి నెలలో అన్నదానం చేయడం ఆనందంగా వుందన్నారు. ప్రతి ఎడాది ఈ నెల మూడో శనివారం వృద్ధులకు అన్నదానం చేయడం ఆనవాయితీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాస్ కోఆర్డినేటర్ ప్రకాష్ పలువురు వృద్ధులు, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఏనుగుల గుంపు స్వైర విహారం

వరి పంట ధ్వంసం

ధ్వంసమైన వరి పంట

ప్రజాశక్తి - రొంపిచర్ల: పులిచెర్ల మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో ఒరిస్సా ఏనుగుల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున పులిచెర్ల మండలంలోని పాలెం పంచాయతీలోని రైతులకు చెందిన పంటలపై ఏనుగులు దాడి చేశాయి. ఈ ఏనుగుల దాడిలో రైతులు భాస్కర్ నాయుడు, సయ్యద్ బాషా తదితర రైతులకు చెందిన వరి పంటను తొక్కి నాశనం చేశాయి. మామిడి చెట్లను విరి చేశాయి. రైతులకు తీవ్ర నష్టం పారైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు వేడు కుంటున్నారు.

ప్రతిభ చూపిన వారికి ఉపకార వేతనాలు

ప్రజాశక్తి - రొంపిచర్ల: 2023-24, 2024-25 విద్యా సంవత్సరాలలో 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలల విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించే కార్యక్రమం రొంపిచెర్ల ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ సహకారంతో రోసా అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, సెక్రటరీ వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. రెండు విద్యా సంవత్సరాలకు సంబంధించి బాలుర ఉన్నత పాఠశాలలో ఆరుగురు, బాలికల ఉన్నత పాఠశాలలో నలుగురు, గానుగచింత ఉన్నత పాఠశాల, రొంపిచెర్ల ఉర్దూ ఉన్నత పాఠశాల, బొమ్మయ్యగారిపల్లి ఉన్నత పాఠశాల, పెద్దమల్లెల ఉన్నత పాఠశాల , కెజివిపి ఉన్నత పాఠశాల నుండి ఇద్దరు చొప్పున మొత్తం 20 మంది విద్యార్థులకు 1,24 వేల రూపాయలు ఉపకారవేతనాల రూపంలో దాతల సాయంతో పంపిణీ చేశారు. 12 జతల స్పోర్ట్స్ డ్రెస్ ను రొంపిచెర్ల బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డి శ్రీనివాసులు, బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు రఫీ బాష, రోసా సభ్యులు నరసింహులు, కిషోర్, మునిరాజ, సుధాకర్ రెడ్డి, జాఫర్ భాష, బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న మహాజన సోషలిస్టు నాయకులు

ప్రజాశక్తి- రామకుప్పం: మందకృష్ణ మాదిగ ఈ నెల17 న చిత్తూరు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ కో ఇన్‌చార్జి వెంకటేష్ మాదిగ కోరారు. శనివారం రామకుప్పం లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. మాదిగల ఆత్మ గౌరవం ,ఐక్యతను మందకృష్ణ మాదిగ సాధించారని, గ్రామస్థాయిలో కమిటీలు పూర్తిచేసుకుని అజెండా కార్యాచరణ చేపట్టాలన్నారు. పద్మశ్రీ అందుకున్న తర్వాత తొలిసారి చిత్తూరు జిల్లాకి వచ్చేస్తున్న సందర్భంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేసేందుకు యువకులు, సీనియర్ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ సమావేశం లో మహాజన సోషలిస్టు పార్టీ రామకుప్పం మండల ఇన్‌చార్జ్ గోవిందప్ప, జయప్ప, శ్రీరాములు, హరి, రంగ, నరసింహులు, సుబ్రహ్మణ్యం, జి వెంకటేష పాల్గొన్నారు.

వైభవంగా శ్రీనివాస కల్యాణం

- భారీగా తరలివచ్చిన భక్తులు
- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం మండలం పరమసముద్రం శ్రీ బేటరాయ స్వామి కొండపై శనివారం టిటిడి ఆధ్వర్యంలో శ్రీవారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం టిటిడి ఆధ్వర్యంలో బేటరాయ స్వామి కొండపై కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అయితే ఈ ఏడు స్వామి వారి కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఓవైపు టీటీడీ మరోవైపు కడ, టిడిపి నేతలు భారీ ఏర్పాట్లు చేశారు. శ్రీవారి కల్యాణోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీదేవి భూదేవి సమేత స్వామి వారి ఉత్సవమూర్తులను అలంకరించి మంగళ స్నానాలు, పట్టు వస్త్రాలు, తదితరాలతో అలంకరించి వేద పండితులు స్వామివారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవంను తిలకించేందుకు స్థానికులతో పాటు తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలకు చెందిన భక్తులు వేల సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది.

నిర్విరామంగా అన్నదానం

బేటరాయ స్వామి కొండపై శ్రీవారి కల్యాణోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యుల పేరు మీద ఉదయం నుండి నిర్విరామంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించేందుకు వేలాదిక భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆర్టీసి వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం,కడపిడి వికాస్ మారమ్మత్, ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, టిటిడి బోర్డు సభ్యుడు శాంతారామ్, రెస్కో చైర్మన్ ప్రతాప్,మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, ఆర్ డి ఓ శ్రీనివాసరాజు, కమిషనర్ శ్రీనివాస్ రావు, కడ అడ్వైసర్ కమిటీ సభ్యుడు రాజ్ కుమార్, మున్సిపల్ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, మహిళ నేతలు, అధికారులు, పూజారులు పాల్గొన్నారు.

పిఎంకె ఉడా చైర్మన్‌కు సత్కారం

ప్రజాశక్తి- కుప్పం: పలమనేరు, కుప్పం, మదనపల్లి అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్‌గా నియమితులైన డాక్టరు సురేష్ బాబును శనివారం ప్రజాశక్తి బృంద సభ్యులు కలిసి సత్కరించారు. డాక్టరు సురేష్ బాబును ప్రజాశక్తి మేనేజర్ సిఎస్ ప్రసాద్, ఏడివిటీ జిల్లా ఇన్‌ఛార్జ్ శ్రీనివాసులు, డివిజన్ ఇన్‌చార్జ్ రామాంజనేయులు, కుప్పం రిపోర్టర్ ఆనంద్ లు ఘనంగా సత్కరించారు. ప్రజాశక్తి విలువలతో కూడిన జర్నలిజంతో ముందుకు సాగుతూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తోందని తాను ప్రజాశక్తి పాఠకుడే అని డాక్టరు సురేష్ బాబు పేర్కొన్నారు. ప్రజాశక్తి పేపర్లో వచ్చే ఎడిటోరియల్ కాలంను తాను క్రమం తప్పకుండా చూస్తానన్నారు. మీడియా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేయాలని, అందులో ప్రజాశక్తి పాత్ర అభినందనీయమన్నారు.

పిఎంకె ఉడా చైర్మన్ సురేష్‌బాబును సన్మానిస్తున్న ప్రజాశక్తి బృందం

ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం): కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల లో భాగంగా ఆటో డ్రైవర్ల కు ఆర్థిక చేయూతను అందించే 'ఆటో డ్రైవర్లకు' అనే కార్యక్రమాన్ని కూటమి నాయకులు అధికారులతో కలిసి పలమనేరులో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం చిత్తూరు డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి జెండా ఊపి ఆటో ర్యాలీని ప్రారంభించారు. గంగవరం మండలంలోని మదర్ థెరీసా కళాశాల వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమం లో పలమనేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, డిఆర్డిఏ పీడీ శ్రీదేవి, ఎం వి ఐ మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమణ రెడ్డి, ఏఎంసి చైర్మన్ రాజన్న, నాయకులు ఆర్. వి. బాలాజీ, రంగనాథ్, కిషోర్ గౌడ్, సోమశేఖర్ గౌడ్, ఆనంద, నాగరాజు రెడ్డి, ఆటో యూనియన్ లీడర్లు మురుగ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పలమనేరులో

పూతలపట్టు: ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి నెరవేరుస్తున్నారని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ కొనియాడారు. శనివారం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంతకు ముందు ఆటో ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలో 1074 డ్రైవర్లకు రూ.1.61 కోట్లు అందించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దొరబాబు, బాబురావు, అమర్నాథ్ రెడ్డి, మురళి నాయుడు పాల్గొన్నారు.

పలమనేరు: ఆటో డ్రైవర్ల సేవలో'ను పలమనేరులో కూటమి నాయకులతో పాటు అధికారులు నిర్వహించారు. చిత్తూరు డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి జెండా ఊపి ఆటో ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, డిఆర్డిఏ పీడీ శ్రీదేవి, ఎం వి ఐ మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమణ రెడ్డి, ఏఎంసి చైర్మన్ రాజన్న, నాయకులు ఆర్విబాలాజీ, రంగనాథ్, కిషోర్ గౌడ్, సోమశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు: ఆటో డ్రైవర్ల ఆర్థిక అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఆదుకుంటున్నదని శాప్ చైర్మన్ రవి నాయుడు అన్నారు. స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహ ఆవరణలో ఆటో డ్రైవర్లకు 15వేలు ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో శనివారం అందజేశారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డ్వామా పిడి రవికుమార్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, ఏపిడి సూట్లూరు శ్రీనివాసులు, ఏపీవో శివశంకర్, ఎంపీడీవోలు, ఏఎంసీ చైర్మన్ సమీపతి యాదవ్ పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు నియోజకవర్గ గంగాధర నెల్లూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ లాంఛనంగా ప్రారంభించారు. జీడీ నెల్లూరు నియోజకవర్గంలోని 936 మంది ఆటో డ్రైవర్లకు రూ 1.40 కోట్ల రూపాయల డిజిటల్ చెక్కును ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమనాయుడు, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, మండల టిడిపి అధ్యక్షుడు స్వామి దాస్, పెనుమూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరుల్ నాథ్, జనసేన ఇన్చార్జ్ పొన్నా యుగంధర్, జీడి నెల్లూరు సింగల్ విండో అధ్యక్షుడు మోహన్ నాయుడు, ఎస్ఆర్ పురం పెనుమూరు మండల పార్టీ అధ్యక్షులు జయశంకర్ నాయుడు, రుద్రయ్య నాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియాజ్ అలీ, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పుంగనూరులో